హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.109	158	180
సూర్యాపేట	రూ.135	173	200
నల్లగొండ	రూ.119	173	196

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 19.2



నల్లగొండ రామాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



నల్లగొండలో ర్యాలీ



మిర్యాలగూడలో రామలక్ష్మణ వేషధారణలో చిన్నారులు



హాలియాలో ఎల్ఈడీ స్క్రీన్‌లో బాలరాముడిని దర్శించుకుంటున్న భక్తులు



నల్లగొండ రాంనగర్ హనుమాన్ టెంపుల్ వద్ద వీక్షిస్తున్న భక్తులు





జై శ్రీరామ్

జిల్లా వ్యాప్తంగా భక్తి భావం

అయోధ్యాపురి బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించి పులకించారు. జగదభిరాముడి వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ఎల్ఈడీ స్ర్కీన్లు ఏర్పాటుచేశారు. అయోధ్య రామాలయంలో అర్చకులు తెల్లవారుజామునే సంప్రోక్షణతో ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రారంభించగా, ఉమ్మడి జిల్లాలోని ఆలయాలకు అప్పటికే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు వీక్షించి జగదభిరాముడికి జేజేలు పలికారు. రామనామస్మరణతో ఆలయాలన్నీ మార్మోగాయి. భక్తుల భజనలు, కీర్తనలతో అంతటా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయ నిర్వాహకులు, పలువురు భక్తులు అన్నదానం చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లోని వీధుల్లో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ స్ర్కీన్ల వద్ద భక్తులు గుమికూడి అయోధ్యలోని క్రతువులను వీక్షించారు. జై శ్రీరాం నినాదాలతో భక్తులు సందడి చేశారు. •8లో..



మిర్యాలగూడలో పూజల్లో పాల్గొన్న భక్తులు



హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ఎజెండా

- ఫిబ్రవరిలో నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ సమావేశాలు
- నియోజకవర్గాన్ని ఒక్కరి చేతిలో పెట్టొద్దు
- ఉద్యమకారులను పట్టించుకోలేదు
- నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమావేశంలో నేతలు

గత పార్లమెంటు ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేలంతా బీఆర్ఎస్ వారే అయినా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న రెండు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అదే తీరుగా రెండు పార్లమెంటు స్థానాలను గెలుచుకోవాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. ఈ మేరకు సోమవారం నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశాన్ని బీఆర్ఎస్ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించింది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ):

నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని నడిపేందుకు అధిక సమయం ఇచ్చామని, పార్టీని, క్యాడర్‌ను నిర్లక్ష్యం చేశామని, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నా, కేసీఆర్‌కు ఢోకా లేదన్నారని,రాజుగారి ఇంట్లో పెళ్లికి ఊరంతా పాలు పోశామన్న చందంగా ఫలితాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. అయితే అంతా ఎమ్మెల్యేల చేతుల్లో పెట్టడంతోనే నష్టం జరిగిందని, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చారని, ఇప్పుడు వారే పార్టీ వీరాయించారని, ఉద్యమకారులకు పార్టీలో ఎప్పుడూ మొండిచేయే మిగులుతోందని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికలే ఎజెండాగా ముందుకు

గత పార్లమెంటు ఎన్నికల నాటికి ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకు తొమ్మిది స్థానాల్లో బీఆర్ఎస్ నేతలే ఎమ్మెల్యేలుగా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉంది. అయినా నల్లగొండ పార్లమెంటు స్థానంలో కాంగ్రె‌స్‌కు చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి పార్లమెంటు స్థానంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం 12అసెంబ్లీ స్థానాల్లో సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి ఒక్కరే బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. గత పార్లమెంటు ఎన్నికలు, ఫలితాలు, అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులే కైవసం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, సమన్వయంతో ముందుకు వెళ్లి విజయం సాధించాలని పార్టీ నేతలు కేటీఆర్, హరీ‌ష్‌రావు, జగదీ‌ష్‌రెడ్డి, కడియం శ్రీహరి భరోసా నింపే ప్రయత్నం చేశారు.

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసమ్మతి అప్పుడే మొదలైందని, ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని పార్టీ పెద్దలు సూచించారు. ఫిబ్రవరి మొదటి వారంలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుందామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఆరు గ్యారెంటీల్లో రెండింటినే ఆచరణలోకి తెచ్చారని, ఎన్నికల వేళ, అధికారంలోకి వచ్చిన తరువాత 200 యూనిట్ల వరకు విద్యుత్ బిల్లులు కట్టాల్సిన పనిలేదని ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నిరుద్యోగ భృతికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వంటి నేతలు చేసిన ప్రకటనల వీడియో క్లిప్పింగ్‌లను ఈ సమీక్షా సమావేశంలో ప్రదర్శించారు. వీటిని ప్రచార అస్త్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటిసారి క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి దాపురించిందని విమర్శించారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ సర్కారు కేంద్రం చేతిలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాంసాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ సంబంధం నల్లగొండ మునిసిపాలిటీలో అవిశ్వాసం సందర్భంగా బయటపడిందన్నారు. మైనారిటీలకు ఈ సంబంధం గురించి వివరించాలని అభిప్రాయపడ్డారు.

సమన్వయలోపమే దెబ్బతీసింది

పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టలేకపోయామని, కాంగ్రెస్ అభూతకల్పనలు, అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. తాము మాట్లాడటమే మొదలు పెట్టకముందు కాంగ్రెస్ వాళ్లు ఉలికిపడుతున్నారని, కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, బొల్లం మల్లయ్య యాదవ్, తదితరులు మాట్లాడారు.

నియోజకవర్గ బాధ్యతలు ఒక్కరికే వద్దు

ఎమ్మెల్యేనే సుప్రీం, నియోజకవర్గానికి ఆయనే సీఎం, ఆయనకు తెలియకుండా ఏ పనీ ముందుకెళ్లొద్దంటూ అధిష్ఠానం నిర్ణయించడంతోనే ఈ ఫలితాలు వచ్చాయని సమావేశానికి హాజరైన కొందరు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆ విధానాన్ని మార్చుకొని నియోజకవర్గం మొత్తం ఒక్కరి చేతిలో పెట్టకుండా సమష్టి నిర్ణయాలకు అవకాశం ఉండేలా చూడాలని అభిప్రాయపడ్డారు. డబ్బున్న వారికే పదవులు, టికెట్ ఇచ్చారని, ఆ బ్యాచ్ అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటుందని, పార్టీ ఓటమిపాలు కాగానే మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు పెద్ద సంఖ్యలో కాంగ్రె‌స్‌లో చేరుకున్న ఉదంతాలను వివరించారు. ఉద్యమకారులకు పార్టీలో మొదటి నుంచి అన్యాయం జరుగుతోందని, ఇకనైనా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ‘ప్రజావాణి’

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



‘ప్రజావాణి’లో దరఖాస్తులు తీసుకొని మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 22: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ‘ప్రజావాణి’ నిర్వహిస్తోందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్‌లో నిర్వహించిన ‘ప్రజావాణి’ కార్యక్రమంలో మంత్రి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన, అదనపు కలెక్టర్ హేమంతకేశవ్ పాటిల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. 85శాతం వైకల్యం ఉన్న దివ్యాంగుడు,మరో మరుగుజ్జురాలి వద్దకు మంత్రి వెళ్లి వారి వివరాలు అడిగితెలుసుకొని వారికి అవుట్‌సోర్సింగ్ కింద ఉపాధి కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో విద్యుత్ సరఫరాలో సమస్య లేకుండా విద్యుత్‌శాఖకు నిధులు మంజూరు చేసినందున యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఎస్ఈని ఆదేశించారు. సరఫరాలో అంతరాయం లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు టెండర్ పిలవాలన్నారు. పట్టణంలో కూడా విద్యుత్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఒక్క నూతన రేషన్ దుకాణం ఏర్పాటు చేయనందున ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొత్త పంచాయతీలకు అనుగుణంగా రేషన్ దుకాణాలు ఏర్పాటుచేయాలని పౌరసరఫరాలశాఖ అధికారులను ఆదేశించారు.

వినతులను సత్వరమే పరిష్కరించాలి

‘ప్రజావాణి’ అనంతరం మంత్రి వెంకట్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ‘ప్రజావాణి’ని అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సామాన్యుల సమస్యలు వినేందుకు ప్రగతి భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 1.50కోట్ల దరఖాస్తులు వచ్చాయన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

రూ.20కోట్లతో ఐటీఐ వద్ద నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీనికి ఈ నెల 26న శంకుస్థాపన చేస్తామన్నారు. జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి కలెక్టరేట్ వద్ద 10 ఎకరాల స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. రూ.510 కోట్లతో ఏఎమ్మార్పీ ప్రాజెక్టు లైనింగ్ పనులు చేపడతామని, రూ.350కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతులు చేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

తిప్పర్తి: పేద ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం తిప్పర్తి మండల పరిధిలోని కంకణాలపల్లి, రామలింగాలగూడెం గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలకు శంకుస్థాపన, అనిశెట్టిదుప్పలపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సబ్ సెంటర్, జొన్నగడ్డలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలోని డీ-40, 39 కాల్వలకు మరమ్మతులు చేసి సాగునీరు ఇస్తామన్నారు. రాజుపేట, జొన్నగడ్డలగూడెం, కాశీవారిగూడెం గ్రామాలకు బీటీరోడ్లు, జొన్నగడ్డలగూడెంలో ప్రాథమిక పాఠశాల నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూకూరి రమేష్, సర్పంచ్‌లు వంటెపాక సుశీల, కొన జానయ్య, ముత్తినేని శ్రీదేవి, వెంకట్‌రాంరెడ్డి, రొట్టెల రమేష్, ఎంపీటీసీలు ముత్తినేని అనూష, బత్తిని మట్టయ్య, జాకటి మోష, ఉయ్యాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు విస్తృత ప్రచారం నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

కలెక్టర్ హరిచందన

నల్లగొండ టౌన్, జనవరి 22 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలో అర్హులైన పట్టభద్రులను ఓటర్‌గా నమోదు చేయించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించి, అవగాహన కల్పించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సహాయరిటర్నింగ్ అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, కనీస వసతులు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాటు అంశాలపై సమీక్షించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఓటరుగా 2020 నవంబరు 1 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. గతంలో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ ప్రస్తుతం ఆ జాబితా చెల్లదని, అర్హత కలిగిన వారందరూ తా జాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని కలెక్టర్ అన్నారు. ఓట హక్కు నమోదుకు ఫిబ్రవరి 6వ తేదీ గడువు అని ఆలోగా సంబంధిత ధ్రువపత్రాలతో ఓటు హక్కు ఉన్న ప్రాంతాల్లోని ఆర్డీవో, తహసీల్దార్లకు సమర్పించాలన్నారు.

ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, వాటిపై అభ్యంతరాలను మార్చి 14వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఏప్రిల్ 4న తుదిజాబితా విడుదల చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలు గుర్తించి కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులు ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఎన్నిఅవసరం అనే నివేదికను సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), ఆర్డీవోలు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పనిచేయాలి

ఎస్పీ చందనా దీప్తి



ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎస్పీ చందనా దీప్తి

నల్లగొండ టౌన్, జనవరి 22 : పోలీ‌స్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించి వారిలో భరోసా కల్పించాలని ఎస్పీ చందనా దీప్తి అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డేలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులను తెలుసుకున్నారు. దాదాపు 20 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల్లో భూసమస్యలు, భార్యాభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపైన ఫిర్యాదు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీసస్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారుడికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షించాలన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లాకు అన్యాయం

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



సీపీఐలో చేరిన అంజయ్యకు పార్టీ కండువా కప్పుతున్న సత్యం

మునుగోడు, జనవరి 22: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లాకు అన్యాయమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మునుగోడులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ అంతర్భాగంలోని డిండి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ పరిసర ప్రాంతాలకు సాగునీటిని సరఫరా చేయాలని, అందుకు అవసరమైన డీపీఆర్‌లను మార్పు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు నిర్లక్ష్యం చూపడంతో ఈ ప్రాంతం సాగునీరుకు నోచలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పనులకు అవసరమైన నిధులు కేటాయించి, పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. నక్కలగండి డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దిగువ ప్రాజెక్ట్‌లకు సాగునీటిని సరఫరా చేయాలని, బ్రాహ్మణవెల్లెంల పెండింగ్ ప్రాజెక్ట్ పనులను సైతం సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నియోకవర్గంలో బెల్ట్ దుకాణాల ద్వారా మద్యం విక్రయాల నిషేధిస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని పార్టీ స్వాగతిస్తోందన్నారు.

అనంతరం బీఆర్ఎస్ నేత రేవెల్లి అంజయ్య సీపీఐలో చేరగా, ఆయనకు కండువా కప్పి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో నాయకులు సురిగి చలపతి, బొల్గూరి నర్సింహ, గురిజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, బండమీది యాదయ్య, గోసుకొండ లింగయ్య, ఈదులకంటి కైలాసం, దుబ్బ వెంకన్న, బండారు శంకర్, దయాకర్, ముత్తయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి 10 ప్రాజెక్టులు ఎంపిక : డీఈవో

నల్లగొండ, జనవరి 22 : జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ విజ్ఞానమేళాలో అత్యంత ప్రతిభ కనబర్చిన 10 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు డీఈవో భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన విజ్ఞాన మేళాకు జిల్లావ్యాప్తంగా 106 ప్రాజెక్టులు వచ్చాయని, పరిశీలన అనంతరం ఉత్తమమైన 10 ప్రాజెక్టులను న్యాయనిర్ణేతలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారని తెలిపారు. ఆయా ప్రాజెక్టులను ఈ నెల 23, 24 తేదీల్లో ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రస్థాయి విజ్ఞానమేళాలో సంబంధిత లింక్ ద్వారా ప్రదర్శిస్తారని తెలిపారు. సీనియర్, జూనియర్ ఒక్కో విభాగం నుంచి ఐదు చొప్పున మొత్తం 10 ప్రాజెక్టులు ఎంపిక చేశామన్నారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతిని సంప్రదించాలని పేర్కొన్నారు.

రైళ్లపై రాళ్లు విసిరి
కేసుల బారిన పడొద్దు

భువనగిరి టౌన్, జనవరి 22: రైళ్లపై రాళ్లు విసిరి కేసుల బారిన పడొద్దని రైల్వే ఇన్‌స్పెక్టర్ వెంకట్రాం అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని హాస్టల్‌లో విద్యార్థులకు సోమవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే ఆస్తులకు నష్టం చేసినా, నడుస్తున్న రైళ్లపై రాళ్లు విసిరినా భవిష్యత్తుకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. రైల్వే ఆస్తులన్నీ భారత ప్రజలవని గుర్తించాలన్నారు. ఉద్దేశపూర్వకంగా లేదా ఉత్సాహం కోసం రైల్వే ఆస్తులకు నష్టం చేసినా, ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవన్నారు. దుందుడుకు చర్యలకు పాల్పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రైల్వే ఎస్‌ఐ సాలకమ్మ ఉన్నారు.

లింగబలిజల అభివృద్ధికి కృషి అభినందనీయం

రామగిరి, జనవరి 22: వీరశైవ లింగాయత్ లింగబలిజల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పటోల సంఘమేశ్వర్, గౌరవ అధ్యక్షుడు శివశ్రీ అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజుకు బసవరత్న అవార్డు అందజేశారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నాగరాజు తెలిపారు.

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్

NTR CINEMAS - 9030161717

అతి త్వరలో బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES 9299992173


రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట

GANESH BHARI 9296509333

BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ వైష్ణవి - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్2 నోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్

GLOBAL CINEMAS LLP



సప్తగిరి 70 - ఆర్టీసి క్రాస్‌రోడ్స్	సంధ్య 70 - ఆర్టీసి క్రాస్‌రోడ్స్	మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	కుమార్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్	ఈశ్వర్ 70 - అత్తాపూర్	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	శివశక్తి 70 ఎంఎం - కాప్రా	తాళ్కూరి 70 - ఇసిఐఎల్	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 70 ఎంఎం - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్	శ్రీరమణ గోల్డ్ - అంబర్‌పేట్	విమల్ 70 ఎ/సి - బాలానగర్	ఆరాధన 70 - తార్నాక
			VLS శ్రీదేవి 70 - చిలకలగూడ
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎస్2 నోమ - మల్లాపూర్	ఏసియన్ వైష్ణవి - ఆర్.సి.పురం	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఆర్.కె. - బంజారాహిల్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	టివోలి - సికింద్రాబాద్
ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
గలేరియా - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మంత్రామాల్ - అత్తాపూర్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సుధా - శాలిబండ	మిరాజ్ సినిమాస్ - చందానగర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి			

హరిహరులకు విశేష పూజలు



లక్ష్మీనృసింహుల నిత్యతిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి 22: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం హరిహరులకు విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. స్వయంభూ పంచలక్ష్మీనారసింహుడికి శ్రీవైష్ణవ పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో, అనుబంధ శివాలయంలో కొలువుదీరిన రామలింగేశ్వరుడికి, స్ఫటిక మూర్తులకు శైవాగమ పద్ధతిలో నిత్యవిధి కైంకర్యాలను నిర్వహించారు. ప్రభాత వేళ సుప్రభాతంతో లక్ష్మీనృసింహుడిని మేల్కొలిపిన పూజారులు గర్భాలయంలోని మూలమూర్తులను సువర్ణ ప్రతిష్ఠా అలంకారమూర్తులను వేదమంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం జరిపి తులసీదళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మండపంలో లక్ష్మీనృసింహుడిని దివ్యమనోహరంగా అలంకరించిన ఆచార్యులు విశ్వక్సేనుడికి తొలి పూజలతో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన శివాలయంలో పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరుడిని, ముఖమండపంలోని స్ఫటిక మూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల సహస్రనామ పఠనాలతో బిల్వపత్రార్చనలు నిర్వహించారు. సాయంత్రం వేళ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల అలంకార వెండి జోడు సేవలు, శివాలయంలో శివపార్వతుల ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాల ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి తిరువీధుల్లో సేవోత్సవం నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.23,96,665 ఆదాయం సమకూరినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.



స్ఫటికమూర్తులకు హారతి నివేదిస్తున్న అర్చకుడు



విషజ్వరాల నివారణకు చర్యలు

● పార్వతీపురం గ్రామాన్ని సందర్శించిన నల్లగొండ డీఎంహెచ్‌వో ● రక్త నమూనాలు సేకరించిన వైద్య సిబ్బంది



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న నల్లగొండ డీఎంహెచ్‌వో కొండల్‌రావు



జ్వర పీడితుల నుంచి రక్తం సేకరిస్తున్న వైద్య సిబ్బంది

నిడమనూరు, జనవరి 22: నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని పార్వతీపురంలో విష జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో కొండల్‌రావు తెలిపారు. సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించి జ్వరాలతో బాధపడుతున్న బాధితులను పరామర్శించారు. విష జ్వరాల నివారణ కోసం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాధితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. విష జ్వరాలు వ్యాపించడానికి గల కారణాలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వైద్య సిబ్బందితో పర్యటించి నీటిని పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదిలారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించారు. గ్రామంలో దోమల నివారణ కోసం తరచూ ఫాగింగ్ చేయాలని డీఎంహెచ్‌వో అధికారులకు సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పారిశుధ్యం లోపించడంతోనే కాల్వల్లోని నీటిలో లార్వా వ్యాప్తి చెంది, దోమలు చేరి విష జ్వరాలు ప్రబలాయని నిర్ధారించారు. జ్వరాలతో గ్రామంలో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామస్తులకు చేపట్టిన రక్త పరీక్షల్లో ఒకరికి మాత్రమే డెంగీ లక్షణాలు కనిపించాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ డీఎంహెచ్‌వో కేశ రవి, జిల్లా మలేరియా అధికారి రుద్రాక్షి దుర్గయ్య, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల వైద్యాధికారి మాధవ్‌కుమార్, ఎంపీవో రామలింగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, సర్పంచ్ వంకా బ్రహ్మన్న, ఉప సర్పంచ్ తిరుపతయ్యాచారి, వైద్య సిబ్బంది కీరిబాయి, వెంకయ్య, పంచాయతీ కార్యదర్శులు కిషన్, పవిత్ర, జానయ్య ఉన్నారు.

లైంగిక దాడి కేసులో 20ఏళ్ల జైలు శిక్ష

సూర్యాపేట లీగల్, జనవరి 22: బాలికపై లైంగికదాడి చేసిన కేసులో నిందితుడికి 20సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.60 వేల జరిమానా విధిస్తూ సూర్యాపేట మొదటి జిల్లా అదనపు జడ్జి ఎస్. అమరావతి సోమవారం తీర్పు చెప్పారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం రామాపురంతండాకు చెందిన గంట మహేష్ మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. దీంతో బాలిక తిరస్కరించింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై లైంగికంగా దాడి చేశాడు. తర్వాత బాలికను తీసుకొని పెనుగ్రంచిప్రోలు, ఆ తర్వాత ఉర్లుగొండ గ్రామంలోని నర్సింహ్మస్వామి దేవాలయంలో 2021 డిసెంబరు 27వ తేదీన బాలికను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడు. ఇంటర్మీడియట్ చదువుతున్న తన కూతురు కన్పించడం లేదని బాధితురాలి తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, అప్పటి సీఐ ఆంజనేయులు నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేశారు. 10మంది సాక్షులను విచారించిన కోర్టు పోస్కో చట్టం కింద, బాల్య వివాహ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద నిందితుడు గంట మహేష్‌కు 20ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.60 వేల జరిమానా విధించారు. జరిమానాలో రూ.50 వేలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పింది.

డీసీఎంలలో తరలిస్తున్న పశువుల పట్టివేత

కోదాడ రూరల్, జనవరి 22: డీసీఎంలలో పశువులను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెర్వు నుంచి హైదరాబాద్‌కు రెండు డీసీఎం వాహనాల్లో 98పశువులను తరలిస్తుండగా మండలంలోని గుడిబండ గ్రామంలో పట్టుకున్నారు. పట్టుకున్న పశువులను గోశాలకు తరలించారు.

చికిత్సపొందుతూ బాలిక మృతి

తుంగతుర్తి, జనవరి 22 : చికిత్సపొందుతూ వ్యక్తి మృతిచెందాడు. మండల పరిధిలోని ఏనుకుంట తండాలో ఈ నెల 17వ తేదీన సిలిండర్ పేలి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో గాయపడిన తండాకు చెందిన బానోతు జోష్ణ(10) గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందింది.

అరెస్టు భయంతో మహిళ ఆత్మహత్య

● హనుమకొండలో ఓ వ్యక్తి వద్ద రూ.లక్ష తీసుకుని పరారీ

● బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు

దేవరకొండ, జనవరి 22: పోలీసులు అరెస్టు చేస్తారనే అవమానం, భయంతో ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడింది. సోమవారం నల్లగొండ జిల్లా దేవరకొండలో ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దేవరకొండకు చెందిన బూషరాజు కళమ్మ, వెంకటయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె రాణి(21) ఉన్నారు. వెంకటయ్య మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, కుమారులు, కళమ్మ కూలి పని చేసు కుంటూ జీవిస్తున్నారు. రాణికి రెండుసార్లు వివాహం కాగా భర్తలను వదిలేసింది. కొంతకాలంగా హనుమకొండ జిల్లాకేంద్రంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ అక్కడే ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగించేది. రాణికి హనుమకొండలో సుమన్ అనే వ్యక్తితో పరిచయం కాగా, అతని వద్ద రూ.లక్ష నగదు, తులం బంగారం తీసుకుని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి స్వగ్రామం చేరుకుంది. దీంతో సుమన్ ఈ నెల 18వ తేదీన హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 20వ తేదీన అక్కడి పోలీసులు దేవరకొండకు వచ్చారు. నగదు తీసుకున్న ఘట నపై కేసు నమోదైందని, హనుమకొండకు రావాలని ఆమెకు చెప్పి వెళ్లిపోయారు. పోలీసులు అరెస్ట్ చేస్తారన్న భయం, అవమానంతో చనిపోతానని ఈ నెల 21వ తేదీన రాణి తల్లికి చెప్పినా ఆమె నమ్మ లేదు. సోమవారం ఉదయం ఇంట్లో టీ తాగిన తర్వాత బెడ్‌రూంలోకి వెళ్లిన రాణి చున్నీతో ఉరివేసుకుంది. కుమార్తె గది నుంచి రాకపో వడంతో అనుమానం వచ్చిన తల్లి, కుటుంబసభ్యులు తలుపు తట్టి చూడగా అప్పటికే రాణి మృతిచెందింది. కుటుంబ సభ్యులు పోలీ సులకు సమాచారం ఇచ్చారు. రాణి తల్లి కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

పెళ్లికావడం లేదని మనస్తాపంతో..

కోదాడ రూరల్: పెళ్లికావడం లేదని మనస్తాపంతో యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో జరిగింది. ఏఎస్‌ఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయం చేసుకుంటూ జీవించే యరగాని కామేశ్వర్‌రావు కుమార్తె హరిలీలా(24) తనకు పెళ్లి కావడం లేదని మనస్తాపంతో ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగింది. దీంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆమెను వెంటనే కోదాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. తండ్రి కామేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ తరలించినట్లు తెలిపారు.

శుభకార్యానికి వెళ్తూ అనంత లోకాలకు



నాగరాణి, యశ్వంత్(ఫైల్)

అనంతగిరి, జనవరి 22: ఫంక్షన్‌కు బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ వద్ద సోమవారం జరిగింది. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలంలోని మాధవరాయనిగూడెం గ్రామానికి చెందిన పుట్టపాక నర్సింహారావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఖమ్మంలో ఫంక్షన్ ఉండడంతో భార్య నాగరాణి(35), అక్క కొడుకు మోదాల యశ్వంత్(8)తో కలిసి బైక్‌పై ఖమ్మం బయలుదేరారు. కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న లారీ మండలంలోని శాంతినగర్ వద్ద బైక్‌ను ఢీకొంది. దీంతో నాగరాణి, యశ్వంత్ అక్కడికక్కడే మృతిచెందారు. నర్సింహారావుకు స్వల్ప గాయాలయ్యాయి. నర్సింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మాధవరాయనిగూడెంలో విషాదఛాయలు

హుజూర్‌నగర్: మండల పరిధిలోని మాధవరాయనిగూడెంకు చెందిన పుట్టపాక నాగరాణి(35), ఆమె అక్క కుమారుడు మోదాల యశ్వంత్(8) మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మాధవరాయనిగూడెంకు చెందిన పుట్టపాక నర్సింహారావు, ఆయన భార్య నాగరాణి ఇద్దరు కలిసి నర్సింహారావు చెల్లెలు ఖమ్మంలో ఉంది. ఫంక్షన్‌కు ఖమ్మం వెళుతుండగా నాగరాణి అక్క కుమారుడైన యశ్వంత్ తాను కూడా పిన్ని బండి ఎక్కి వస్తానని చెప్పడంతో యశ్వంత్‌ను బైక్‌పై ఎక్కించుకుని వెళ్లారు. అనంతగిరి మండలం శాంతినగర్ వద్ద బైక్‌ను లారీ ఢీకొనడంతో నాగరాణి, యశ్వంత్ మృతిచెందారు. సోమవారం మధ్యాహ్నం మృతదేహాలను మాధవరాయనిగూడెం తరలించగా మొదట యశ్వంత్ అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం నాగరాణి అంత్యక్రియలు పూర్తి చేశారు.

కంప్రెషర్ ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్



బోల్తా పడిన ట్రాక్టర్, ప్రవీణ్(ఫైల్)



దేవరకొండ: కంప్రెషర్ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడి డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలోని తూర్పుపల్లిలో సోమవారం జరిగింది. ఎస్‌ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... కొండమల్లేపల్లి మండలం దోన్యాల గ్రామానికి చెందిన ఇరగదిండ్ల ప్రవీణ్ (24) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం కొమ్మరి లక్ష్మయ్య ఫోన్ చేసి కంప్రెషర్ ట్రాక్టర్ నడిపేందుకు రమ్మనడంతో పనికి వెళ్లాడు. ట్రాక్టర్ తీసుకొని వెళ్తుండగా తూర్పుపల్లి వద్ద కంప్రెషర్ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రవీణ్‌కు భార్య అరుణ, కూతురు ఉంది. అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.





మిర్యాలగూడలో జోరుగా గోవా మద్యం దందా

● అడ్డదారిలో తరలింపు ● బెల్టుషాపుల్లో యథేచ్ఛగా విక్రయాలు ● తరుచూ పట్టుపడుతున్న గోవా మద్యం సీసాలు



మిర్యాలగూడలో గోవా మద్యంతో పట్టుబడిన నిందితులు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 22: విహారయాత్రల మాటున గోవా మద్యం సీసాలు రాష్ట్ర సరిహద్దుదాటి వస్తున్నాయి. కొందరు యువకులు ముఠాగా ఏర్పడి గోవా మద్యం దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు చెక్‌పోస్టుల్లో అధికారుల కంటపడకుండా అడ్డదారిలో తెచ్చిన మద్యాన్ని ఆర్డర్లపై మద్యం ప్రియులకు సరఫరా చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని వైన్స్‌షాపుల్లో లభించే బ్రాండెడ్ మద్యం బాటిళ్ల కంటే చౌకధరకు లభించడమేగాక పాత లిక్కరు కావడంతో మద్యం ప్రియుల నుంచి మంచి డిమాండ్ లభిస్తోంది. దీనిని సొమ్ముచేసుకునేందుకు మిర్యాలగూడ పట్టణంలోని శివారుకాలనీలకు చెందిన కొందరు వ్యక్తులు గోవా మద్యాన్ని విక్రయిస్తున్నారు. దీంతో మిర్యాలగూడ పట్టణం గోవా మద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఆంధ్రా సరిహద్దుకు సమీపంలో ఉన్న పట్టణం నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలకు గోవా మద్యం సరఫరా జరుగుతున్నట్లు సమాచారం. గత కొద్ది నెలలు గుట్టుగా సాగిపోతున్న నాన్‌డ్యూటీ పేయిడ్ లిక్కర్ దందా మూడుపువ్వులు ఆరుకాయలన్న చందంగా విరాజిల్లుతోంది. ఎన్‌డీపీలిక్కర్ బెల్టుషాపుల్లో లభిస్తున్న తీరు అందుకు నిదర్శనం. రాష్ట్రప్రభుత్వానికి లిక్కర్ అమ్మకం ద్వారానే ప్రధానంగా ఆదాయం సమకూరుతోంది. దీంతో గతంలో కంటే 2023- 25 మద్యం పాలసీలో ప్రాంతీయ జనాభాను పరిగణించి కొత్తగా వైన్స్‌షాపులను కేటాయించారు.

రూ.35వేల విలువైన గోవా మద్యం పట్టివేత

గోవా నుంచి అక్రమంగా మద్యం తెచ్చి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్‌పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్, గాంధీనగర్‌లో ఆబ్కారీ పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. అశోక్‌నగర్‌కు చెందిన శివనాగేందర్, గాంధీనగర్‌కు చెందిన దేవేందర్ గోవా మద్యాన్ని తీసుకవచ్చి అక్రమంగా నిల్వచేసినట్లు గుర్తించారు. వారి నుంచి గోవాలో విక్రయించే వివిధ బ్రాండ్లకు చెందిన 13 ఫుల్‌బాటిళ్లు, 60ఎంఎల్ మోతాదులోని 17బాటిళ్లు, 50ఎంఎల్ మోతాదులోగల నాలుగు బాటిళ్లను నాన్ డ్యూటీపేయిడ్ లిక్కర్‌గా గుర్తించి సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ.35వేలు ఉంటుందని సీఐ తెలిపారు. నాన్‌డ్యూటీ పేయిడ్‌లిక్కర్‌ను అక్రమంగా నిల్వ చేసిన ఇద్దరు నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. గోవా మద్యం విక్రయాలను అరికట్టేందుకు వాడపల్లి, నాగార్జునసాగర్‌లోని రాష్ట్రసరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచినట్లు తెలిపారు.

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

భువనగిరి టౌన్, జనవరి 22: గుర్తుతెలియని వాహనం ఆటోను వెనుకనుంచి ఢీ కొట్టడంతో బోల్తా పడి నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలో సోమవారం జరిగింది. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన చింతల జహంగీర్, భువనగిరి సావిత్రమ్మ ఆటోలో హైదరాబాద్ నుంచి భువనగిరి వైపునకు వస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వచ్చి ఆటోను పట్టణ శివారులో ఢీ కొట్టింది. దీంతో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టి రోడ్డు పక్కనే ఉన్న గుంతల్లోకి దూసుకెళ్లడంతో వారిని ఆటోలో ప్రయాణిస్తున్న వారిద్దరితో పాటు మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, బాధితులను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

మూతపడిన పాఠశాలలను ప్రారంభించాలి

రామగిరి, జనవరి 22: నల్లగొండ జిల్లాలోని హరిజన, గిరిజన ఆవాస ప్రాంతాల్లో మూతపడిన పాఠశాలలను పునఃప్రారంభించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి కోరారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేడే రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్, చండురు, మునుగోడు మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఈసం రాంబాబు, ఎర్రోల యాదగిరి, సంకు లింగయ్య, బాలస్వామి, వేముల సైదులు, చందపాక నరేష్, తదితరులు ఉన్నారు.

డ్వాబ్ కార్యాలయంపై దాడి

నల్లగొండ టౌన్, జనవరి 22: నల్లగొండ జిల్లాకేంద్రంలోని గొల్లగూడలో ఉన్న డ్వాబ్ కార్యాలయంపై గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం ఉదయం దాడికి పాల్పడ్డారు. డ్వాబ్ కార్యాలయంపై చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషనలో ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాబ్ సంస్థపై దాడికి పాల్పడి ఆస్తి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుండగుల నుంచి నష్టపరిహారం వసూలు చేసి ఇవ్వాలన్నారు. ఇకపై ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా రక్షణ కల్పించాలని కోరారు.



డ్వాబ్ కార్యాలయంలో ధ్వంసం చేసిన ఫర్నిచర్

రాహుల్‌గాంధీ న్యాయ్‌యాత్రపై దాడి సిగ్గుచేటు



అస్సాం సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

మోత్కూరు, జనవరి 22: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో బీజేపీ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని కాం గ్రెస్ నాయకులు అన్నారు. దాడిచేయడాన్ని నిరసిస్తూ యాదాద్రిభువగిరి జిల్లా మోత్కూరు అంబేడ్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, మలిపెద్ది మల్లారెడ్డి, అవిశెట్టి కిరణ్, కొనతం నరేందర్‌రెడ్డి, అన్నెపు పద్మ, నిమ్మల శ్రీనివాస్, గుండు శ్రీను, తండ సత్తయ్య, సమీర్, సమ్మయ్య, నర్సింహ, లక్ష్మయ్య, జనార్ధన్, శేఖరాచారి పాల్గొన్నారు.

జైశ్రీరామ్.. జై శ్రీరామ్..

రామనామస్మరణతో మార్మోగిన ఆలయాలు - జిల్లాలో పలుచోట్ల శోభాయాత్రలు

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

అయోధ్య నగరంలో రామమందిరం, బాలరాముని ప్రాణప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా సోమవారం జిల్లాలోని పలు ఆలయాల్లో భక్తులు జగదాభిరామునికి జేజేలు పలికారు. అర్చకులు తెల్లవారుజాము నుంచే సంప్రోక్షణ చేసి స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో ఆలయాలకు చేరుకుని స్వామి వారికి విశేషంగా పూజలు నిర్వహించారు. రామనామ స్మరణతో జిల్లాలోని ఆలయాలు మార్మోగాయి. వాడవాడలా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. సీతారామలక్ష్మణులకు ప్రత్యేకాలంకరణ చేసి స్వామి వారి దివ్యదర్శనం కోసం ఏర్పాట్లు చేశారు. భక్తుల భజనలు, కీర్తనలతో భక్తులు పరవశం పొందారు. దీంతో ఆలయాలన్నీ భక్తులతో సందడి చేశాయి. రాముడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. కొన్ని ఆలయాల్లో అయోధ్య నగరంలో జరిగే బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. శ్రీరాముని భక్తిపాటలతో ఆర్కెస్ట్రా, భజన, రామకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో కోలాటాలు, డప్పు వాయిద్యాలతో స్వామివారి శోభాయాత్రను అంగరంగవైభవంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయ, లవకుశ వేషధారణలో అలరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.


దేవరకొండ: రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్


నల్లగొండలో భజనలు చేస్తున్న బీజేపీ నాయకులు


మహిళల కోలాట ప్రదర్శన


నకిరేకల్‌లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు


చిట్యాలలో రాముడి ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు



ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ


శివాజీనగర్‌లో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

● నల్లగొండలో ర్యాలీ




శాలిగౌరారం: భైరవునిబండలో పల్లకి సేవ


దీపాలు వెలిగిస్తున్న చిన్నారి


మిర్యాలగూడ: భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్


నల్లగొండ పీటీకాలనీలో ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తుల పూజలు


హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


నల్లగొండ: అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు


హాలియాలో వివిధ వేషధారణలో విద్యార్థులు


నల్లగొండ : రామాలయంలో రామకీర్తనలు చేస్తున్న భక్తులు


నార్కట్‌పల్లిలో ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న యువకులు


నిడమనూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న భక్తులు

పారిశ్రామిక వాడగా నకిరేకల్ : వీరేశం


కేతేపల్లిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి, కేతేపల్లి, జనవరి 22: రాబోయే రోజుల్లో 65వ నెంబర్ జాతీయ రహదారిపై నకిరేకల్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక వాడగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నార్కట్‌పల్లి, కేతేపల్లి మండలకేంద్రాల్లో సోమవారం నిర్వహించిన సమావేశాల్లో ఆయా మండలాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. పారిశ్రామిక అభివృద్ధితో నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. అభయహస్తం దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుందని, వంద రోజుల్లో హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఖచ్చితంగా అమలుచేస్తుందని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో భాగంగా ఇస్తామన్న తులం బంగారం కానుకకు నూతన మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. నార్కట్‌పల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ చేయబడిన మేరకు డ్రైనేజీ నిర్మాణం చేయిస్తానన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని మాండ్ర గ్రామశివారులో కక్కిరేణికి వెళ్లే దారిలో ఉన్న స్వర్ణగిరిపై ఇటీవల నూతనంగా నిర్మించిన పట్టాభి రామాలయంలో నిర్వహించిన నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఉత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవోలు యాదగిరి, హరికృష్ణ, తహసీల్దార్లు పద్మ, మధుసూదన్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ ఆజం, ఎంపీపీ శేఖర్, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, వివేక్, సత్తయ్య, ఊశయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సంధ్యాప్రవీణ్, సుందర్, సింగిల్‌విండో చైర్మన్ బోల్ల వెంకట్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ్ యాత్రపై దాడి అమానుషం

హాలియా, జనవరి 22: కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ చేస్తున్న న్యాయ్ యాత్రపై దాడి చేయడం అమానుషమని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్ అన్నారు. బీజేపీ చేస్తున్న అన్యాయాలపై చేపట్టిన యాత్రలో భాగంగా అస్సాంలో యాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం హాలియాలో అస్సాం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.

250 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి : బాలునాయక్

దేవరకొండ, జనవరి 22: దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిని వంద నుంచి 250 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం డీసీహెచ్ మాతృనాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములునాయక్, డాక్టర్లు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డాక్టర్లు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలందించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యమిస్తుందని అన్నారు. ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందికి వేతనాలు పెంచాలని ఆసుపత్రి సూపరింటెండ్ రాములునాయక్ కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వ్యవసాయశాఖ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రైతులకు అందుబాటులో ఉండి వివిధ పంటలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయ న అధికారులను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణంలోని కోదండరామాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. కోదండరామాలయంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీలు జాన్‌యాదవ్, రేఖ శ్రీధర్‌రెడ్డి, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, శిరందాసు కృష్ణయ్య, రాంసింగ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

హాలియా, వేములపల్లి, శాలిగౌరారం, జనవరి 22: ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోలు గంధం పద్మావతి, చంద్రకళ, సూపర్‌వైజర్ బచ్చుపల్లి జ్యోతి అన్నారు. సోమవారం హాలియా కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాల, వేములపల్లి ఆదర్శ పాఠశాల, శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలోని పాఠశాలల్లో నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలను రక్షించాలని, ఆడపిల్లలకు చదువుకొని ఉన్నతస్థాయికి చేరాలనే నినాదంతో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలికలకు న్యూట్రీషన్, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదేవిధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారిన్ని తీసుకోవాలని సూచించారు. బాలికలు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరగకుండా చైతన్యవంతంగా ఉండాలన్నారు. బాలికల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, నిరక్షరాస్యతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయా కార్యక్రమాల్లో ఏసీడీపీ వో సువర్ణ, సూపర్‌వైజర్లు కె.రమాదేవి, సునీత, రజిని, నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్ శాంతమ్మ, స్పెషలాఫీసర్ హైమావతి, అధ్యాపకులు, జూనియర్ కళాశాల లెక్చరర్లు లింగారెడ్డి, లింగమూర్తి, ఆదిరెడ్డి, గోపిక, హరికృష్ణ, హెచ్‌ఎం మహేశ్వర్, అంగన్‌వాడీటీచర్లు రజిత, రోజా, పద్మ, శశికళ, జయమ్మ, శోభారాణి, అంజమ్మ పాల్గొన్నారు.

సీఎం సలహాదారుడు నరేందర్‌రెడ్డిని కలిసిన టీడీపీ నేతలు


వేం నరేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ, జనవరి 22: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సలహాదారుడిగా నూతనంగా నియమితులైన వేం నరేందర్‌రెడ్డిని టీడీపీ జిల్లా నాయకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కసిరెడ్డి శేఖర్‌రెడ్డితో పాటు టీడీపీ రాష్ట్ర వాణిజ్య సెల్ అధ్యక్షుడు డి.దుర్గారావులు నరేందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

హాలియా, జనవరి 22: ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియాలో 2023-24 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నియామకం కోసం ఈ నెల 27వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులను నేరుగా సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్ సోమవారం తెలిపారు. కళాశాలలో ఇంగ్లీష్ -1, కామర్స్-1 సబ్జెక్టుల నియామకానికి పీహెచ్‌డీ, నీట్, సెట్ గల వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించాలి

కనగల్, జనవరి 22: జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని ప్రజాస్వామ్య ఫోరం తెలంగాణ కన్వీనర్ చోల్లేటి ప్రభాకర్ డిమాండ్ చేశారు. కనగల్‌లో ప్రజాస్వామ్య ఫోరం తెలంగాణ కరపత్రాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జనాభా ప్రకారం మెజార్టీగా ఉన్న బీసీలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేదన్నారు. త్వరలో జరిగే ఎంపీ ఎన్నికల్లో నల్లగొండ నుంచి బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. సామాజిక న్యాయం కోసం బీసీలు ఐక్యం కావాలన్నారు. కార్యక్రమంలో ఏటెల్లి సైదులు, రమేష్, శంకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా సైదులు

తిరుమలగిరి(సాగర్): టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా ఎరనాగుల సైదులు ఎన్నికయ్యారు. మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎరనాగుల సైదులు, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీదేవి, కోశాధికారి నోముల నాగేందర్, ఉపాధ్యక్షులుగా వినయ్‌కుమార్, కుమారి, సభ్యులను ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం...

చింతపల్లి: చింతపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎల్.రాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మసూద్ షరీఫ్ తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

చిట్యాలరూరల్: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రేణుక ఎల్లమ్మ కోలాట బృందానికి ఎమ్మెల్యే వేముల వీరేశం డప్పులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, చెర్కు సైదులు, పట్ల జనార్ధన్, బొడ్డు శ్రీను, లింగయ్య, యాదమ్మ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండలంలోని ఎనుగులదోరి ప్రాథమిక పాఠశాలలో గురుకుల ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కావల్సిన స్టడీ మెటీరియల్‌ను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం సతీష్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, సంస్థ సభ్యులు ఎల్లాచారి, గిరిబాబు పాల్గొన్నారు.

దామరచర్ల: కొండమల్లేపల్లిలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని భార్గవి మృతిపై ప్రభుత్వం విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్ డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దాసరి భార్గవి ప్రార్థన సమయంలో కళ్లు తిరిగి కిందపడి పోయిందని అన్నారు. ఆ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి మృతికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. ఆ కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనిత, మానస, కీర్తి, రమేష్, కార్తీక్, వంశీ, తరుణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: మండలంలోని కొణాతాలపల్లిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి సోమవారం లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, సత్తిరెడ్డి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల: మండలంలోని వాడపల్లి వద్ద గల సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతిని ప్రభుత్వం రద్దు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలు, దుమ్ము, ధూళి, కాలుష్యంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్యం వల్ల పొలాలు దెబ్బతింటున్నాయని, భూగర్భజలాలు కలుషితమవుతున్నాయన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు ఫ్యాక్టరీపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.

మిర్యాలగూడ టౌన్: కులగణన చేపట్టాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసినట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్ తెలిపారు. డీసీసీ ప్రెసిడెంట్ కేతావత్ శంకర్‌నాయక్‌తో హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీల సమస్యలను మంత్రికి వివరించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యను కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో గుండు నరేందర్, చౌగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని బుడమర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీభక్తాంజనేయస్వామి సహిత సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో దర్వాజ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెయ్యి మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్, ఉపసర్పంచ్ మామిడాల శివ, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ చెదురుపల్లి సైదులుగౌడ్, ప్రధానకార్యదర్శి నర్సింహ, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మునుగోడు: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని సర్పంచ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిర్యాల వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన ఈ నియోజకవర్గం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందడానికి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి కట్టబెట్టి అధిక నిధులు కేటాయించాలని కోరారు.

మిర్యాలగూడ రూరల్: సోషల్ ఆడిట్‌కు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఎఫ్ఏలకు, టీఏలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ కార్యదర్శి ఆడిట్ రికార్డులను సిద్ధం చేసుకొని సోషల్ ఆడిట్ తనిఖీకి గ్రామాల్లో సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ గంగరాజు, డీఆర్‌పీలు, ఎంపీవో వీరారెడ్డి, ఏపీవో కళావతి, పి.కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

శాలిగౌరారం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకారం గ్రామ మాజీ సర్పంచ్, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ కందాల భద్రారెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సింగిల్‌విండో వైస్ చైర్మన్ సీఎంరెడ్డి కోరారు. భద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆకారం గ్రామంలోని భద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కందాల సమరంరెడ్డి, ఇంతియాజ్‌అహ్మద్, పరమేష్, వెంకటయ్య, వెంకన్న, శ్రవణ్, సైదయ్య పాల్గొన్నారు.

గుర్రంపోడు: గుర్రంపోడు గ్రామ పంచాయతీలోని వద్దిరెడ్డిగూడెం, శాంతినగర్‌లను కలిపి నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని వద్దిరెడ్డిగూడెం గ్రామస్థులు సోమవారం ప్రజావాణిలో మంత్రి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందనను కలిసి వినతిపత్రం సమర్పించారు.

CLASSIFIEDS

WANTED

★ ప్రముఖ పోల్ట్ కంపెనీలో పనిచేయుటకు హెవీ వెహికిల్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు, క్లీనర్లు, సూపర్‌వైజర్లు కావలెను. వివరాలకు సంప్రదించు చండి సెల్ : 9490157858

AJY_622396

PLOT FOR SALE

★ Plot for sale 165 Sq.yd, west face in CSR developr venture, beside "New Vivera Hotel", Yadadri bi-pass road. Cell : 8885556861

AJW-13085

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only

For Ads Contact :
NALGONDA DIST 9985413365, 9985413656
SURYAPET DIST 9703618713, 9985401015
YADADRI BHONGIRI DIST 9177572576